# ఏటి ఒడ్డున తాటిచెట్టు

**మా** మావయ్యొకాయనున్నాడు- ఆయన ఏటి ఒడ్డున తాటిచెట్టు లాగుంటాడు. చాలా సడెన్గా వచ్చి సడెన్గా నిష్క్రమిస్తూ వుంటాడు నాటకంలో పోర్షన్లా. ఆయనోఘాటు "హల్లో" అంటూ చేతు లూపుగుంటూ అర్ధరాత్రొచ్చాడు. "అయామ్ సారీ" అని నడుంవంచి మా యిద్దరికీ తాను హఠాత్తుగా వచ్చి మమ్మల్నిబ్బంది పెట్టబోతున్నందుకు క్షమార్పణచెబుతూ "బైదిబై స్నానం చెయ్యాలి. గోరువెచ్చగా వున్నా ఫరవాలేదు" అని కళ్ళు తిప్పుతూ గలివర్ లిల్లిపుట్ రాజు రాణీలకేసి చూసినట్లు మా యిద్దరి కేసి చూసి రెండు చేతులతో రెండు మోకాళ్ళమీద చరుచుకుంటూ గోడకేసి నడిచాడు. అక్కడో వూదొత్తుల కేలండరుంది. అందులో పళని సుబ్రహ్మణ్యేశ్వరుడున్నాడు. ఆకుపచ్చ రంగులో మళయాళీ అక్షరాలున్నాయి. వాటి కేసి ప్రాచీన లిపి పరిశోధకుడిలా చూస్తూ "హూ యీజ్ దిస్ ఫెలో" అన్నాడు. మావారు తప్పంతా నామీదతోస్తూ"అది అది తెచ్చి తగిలించింది లెండి" అంటూ నసిగారు పళని అంటూ నవ్వారు.

"హేంగ్ హిమ్" అన్నాడు తాటిచెట్టు మావయ్య పళ్ళుకొరుకుతూ, "వీడుపామా?" అన్నాడు క్రోశ్నిస్తూ. "సుబ్రహ్మణ్యేశ్వరుడంటే పామే అని చెప్పండి" అని నేను మావారి వీపుగోకాను. "నువ్వే చెప్పు"అన్నట్లు చూశారు మా పట్టి వినాయకుడిగారు. "నేన్చెప్తాను" అని మా అంకుల్ "వీడుట్రైబల్‌గాడ్, టేక్ సరెగ్జాంపుల్ గరుడుడుడూ — వీళ్ళంతా మీని

యల్ గాడ్స్ ఆఫ్‌కోర్స్.... నీళ్లున్నాయా ?" "ఫ్లాస్కులో వుంటాయి చూడవే" అని మావారుపై కసేశారు. మా తాటిచెట్టు మావయ్య లాఫింగ్ శ్రీలా పగలబడి నవ్వేసి "మీ రిద్దరూ ఫ్లాస్కులో నీళ్లతో స్నానాలు చేస్తారా?" అని మమ్మల్ని వేళాకోళం చేస్తాడు. చేస్తే చేశాడుగాని "వేడీన్నీళ్ళున్నాయి" అని పంపుతిప్పి బాల్చీ నింపివచ్చాను. పైన మేడమీద టాంకు రోజల్లా హీటెక్కి వుందేమో ఆ నీళ్ల స్నానానికి పాళంగా వున్నాయి. రక్షించారనుకుని "స్నానం చేయొచ్చు మావయ్యా" అని య్యా య్యా దీర్ఘం తీసుకుంటూ లోపలి కెళ్ళాను. "బోయ్ టీ చేయమని చెప్పు" అన్నాడు మామయ్య. నన్ను "బోయ్ అంటాడేవిట్రా ఖర్మ ?" అనుకుని యింత టీగుండ కలిపేసి పంచదారవేసి యిస్తే "రా"టీని "రా రమ్ము"అని రమ్ములా తాగేస్తాడనుకుని ఆ పనిలో కళ్లు నులుముకుంటూ మావారికి యాక్షన్‌చేసి చెప్పాను. "ఏవిటి తింటాడ"ని. మేమిద్దరమే వున్నాం, యింట్లో తినడానికి రెడీగా ఏమీలేదు. మావారు పబ్లిక్ సర్వీస్ కమిషన్ ముందు నిల్చున్న అభ్యర్థిలా నిలబడి వూ, ఆ, ఆహా, అలాగే, యస్, ఆల్‌రైటు అంటున్నారు. లుంగీవుందా ? అన్నాడాయన నడుస్తూ. "హాహా" అంటూ బట్టల స్టాండువైపు తీసికెళ్ళారు బుల్లివేలట్లాగా మావారు.

ఆ గదిలో లైటులేదు. బల్బు మాడిపోయింది. అహ మాడిపోలేదు. దాన్ని పైకి టేబుల్‌లైటుకి గుచ్చి మీదకి పట్టుకెళ్ళారు పిల్లలు చదువుకుందుకు. మా యింట్లో ఆఫ్‌కోర్స్ ఒక గదిలో ఎప్పుడూ ఒక బల్బు మాడిపోయి గాఢాంధకారంగా వుంటుంది. ఆ చీకట్లో అన్ని వస్తువులూ పోల్చుకోవడం మా కటవాటే. మావారు లుంగీ తీసి యిచ్చారు. "వ్హాటీజ్ దిస్ సో లెంగ్త్ సీరియల్ నవల్లాగా" అని మా మావయ్య హాశ్చర్యపోయాడు. మావారు కంగారు పడిపోతూ "సారీ సారీ అది శారీ అండీ" అని నిజమైన లుంగీతీసి అందించారు. మావయ్య షాక్ తిన్నాడు. "బట్టల స్టాండు దగ్గర బల్బు వుండాలోయ్" అని పళ్లు కొరుక్కున్నాడు. నేను అంతఃపురంలోంచి దుర్యోధనుడ్ని చూసి ద్రౌపది నవ్వినట్లు నవ్వుకున్నాను. ఆరేసిన బట్టల్ని మడతలు పెట్టి సైడు బై సైడున పెట్టడం నా

కలవాటే—మావారు కూడా చీకట్లో చీరను లుంగీ అనుకొని లాగి "సో లెంగ్తీ" అని కంగారుపడటం కద్దు.

తాడిచెట్టు మావయ్యను బాత్రూంలోకి కండక్టు చేశారు మావారు స్లోగా. అక్కడ బల్బు కూడా వెలగదు. ఇవతల లైటు వేస్తే లోపల మసక మసగ్గా వెల్తురు పడుతుంది. అంతలో ఆయన మాగెస్ట్ ఘూస్‌లీగా అరుస్తూ తలుపు త్రోసుకుని "వాటీజ్ దిస్" అని మా వైపు కొంచెం యాంగ్రీగా చూచాడు. నేను నిశ్చేష్టురాలనై గుండెలు కొట్టుకోగా స్టాండపాన్ది బెంచిలా నిలబడిపోయాను. మావారు అప్రతిభులైపోయారు. నా మతి



మండ-ఆ గదిలో వేడినీళ్ళు తోలిపిన బాల్టీ పక్కన మరో బాల్టీ వుంది. రేపు పొద్దున్న లేచి యిడ్డీలు వేద్దామని పొట్టుతీయని మినప్పప్పు ఓ కిలో నానవేశాను. ఆదీయన హడావిడిలో తలారాపోసుగున్నట్లున్నారు. "కాదండీ-వేడ్నీళ్ళు పక్కబాల్చిలో వున్నాయి" అని కాదండీ మావారికి తరువాత డైలాగు మా మామయ్యకీ చెప్పి ఇంజన్ టీ చేయటానికి తప్పుకున్నాను నవ్వాగక.

రేపు పొద్దున్న ఇడ్లీలకు మినప్పిండి రుబ్బుకోవటానికి లేదుగదా అనే విచారంతోనూ, తరువాత యీ మహానుభావుడికి తిండికి ఏమి తయారుగా లేదే అన్న విచారంతో కొంత మాంచి నిద్ర చెడిపోయినందుకు

యింకా మరికొంత విచారిస్తూ యింతవరకు వచ్చాక బద్దకిస్తే ఆ బోరు దక్కదని పావుశేరు బియ్యం తలగొట్టి అత్తెసరు గ్యాస్‌పొయ్యి మీద కెక్కించాను. శాండల్ సబ్బుతో ఘుమ ఘుమ లాడిపోతూ తలారస్నానం చేసి మా తాటిచెట్టు మామయ్య "డోంట్ వర్రీ" అని మావారి భుజంమీద చేయివేసి ఓదారుస్తూ హాల్లోకి నడిచారు. "వ్హాట్ నెక్ట్స్" అని బాగ్‌లోనుంచి సాల్ట్ బిస్కట్సు ప్యాకెట్ తీసి న్యూస్‌పేపరు పరిచి దానిమీద ఒంపారు. "కమాన్ టేకిట్" అన్నారు. మా వారికి బహుశా ఓ రాత్రివేళ ఓ నిద్ర చేశాక లేచి ఏదైనా తినాలంటే పళ్లు తోముకోవాలా అక్కర్లేదా అన్న సందేహం వచ్చి వుండవచ్చు. "మొగం కడుక్కునొస్తా" అని లేచారు.

"మినప్పప్పు బొచ్చి జాగ్రత్తసుమా" అని మా మామయ్య వార్నింగిచ్చాడు. అహ్హా అని తలకాయ వూపుతూ మా వారు నిద్ర కళలను చన్నీళ్ళతో చెరుపుకుని నేనిచ్చిన రాగి టీ చెంబుని గ్లాసులోన్లి జాగ్రత్తగా పట్టుకుని టేబుల్మీద పెట్టారు. అన్నం, వడియాలు వేయించి, చింతపండూ వుల్లిపాయవేసి పచ్చడి తొక్కాలను కుంటున్నాను ? మా మావయ్య అర్థ నిమిలిత నేత్రాలతో మావారికేసి చూస్తూ టీని షాంపైన్లాగా చప్పరిస్తూ గ్లాసు పైకెత్తి "వేరీజ్ దట్ బోయ్" అన్నాడు నన్నుద్దేశించి. "ఎహేయ్ ఎషేవ్ ఇదిగో" అంటూ మా కేర్ టేకర్ పొలికేక పెట్టారు. మా మావయ్య ఒక కాన్ఫరెన్స్‌ను ఎడ్రెసు చేస్తున్నంత గంభీరంగా "బడ్డీ (అమెరికన్‌సాంగ్) నీకు హంబ్రాయిడ్ తెలుసునా?" తెలీదన్నారు మా వారు.

కోబ్రాకంటే థవుజండ్ టైమ్సు డేంజరస్. ఇలా నిలబడింది అంటే ఆరడుగుల ఎత్తుంటుంది. నీ కళ్లలోకి సూటిగా గుచ్చి యిలా యిలా కాటు వేస్తుంది. అని చేత్తో పొడిచి బుస్‌మన్నాడు. దాని విషానికి తిరుగులేదు. అంతేగాక నలభై నిమిషాల్లో ఛాప్టర్ క్లోజ్. దాంట్లో ఆడపాము మరీ మరీ డేంజరస్. మగది మన్లాగే కొంచెం చవట, వింటున్నావా అమ్మడూ, హమ్డ్రాయిడు గురించి చెబుతున్నా. దాని విషం గ్రాముకెన్ డాలర్స్. గుండుసూది మొనమీద నిలిచే డ్రాప్ మన లోపలికి ఇంజెక్టు చేస్తే అది వండర్స్ చేస్తుంది. దాన్నిపట్టి ఒక పాముని జూలో పెట్టారు మనవాళ్లు. దాని ఆహా

రము తెలుసా-చిన్న చిన్న పాముల్ని తింటుంది. కాని అది జూలో ఒక్క-కప్పనుగాని, పిచికనుగాని, పామునిగాని తినకుండా నిరాహారదీక్ష పట్టింది. అది సత్యాగ్రహంచేసి చచ్చినందుకు జూ అధికారుల్ని ప్రజలు తిట్టిపోసి ఆ పాముని ఊరేగింపు సమాధిచేసి గుడి కట్టారు. ఈ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆ హమ్‌గ్రాయిడ్ అవునా కాదా అని నా అనుమానం. అని కళ్ళు అదోలా త్రిప్పి సైగర్ సైగర్ పన్డికాదు తెలుసా—మంగోలియా నుంచి వచ్చింది. దానికి చల్లగా వుండాలి. ఎండ ఓర్చుకోలేదు. మన పులి పస్తను కుంటున్నామా పన్డికాదు. మంగోలియన్ పులి ఫర్‌ఫెక్ట్ జంటిల్మన్. చిరతపులి పన్డి. అది డర్టీ స్కౌండ్రల్ చెల్లైకుక్కతుంది. అరిచి గోల చేసి మళ్ళీ భయపెట్టేస్తుంది. కాని రేచుకుక్క- లున్నాయి చూశారా వాటిని చూస్తే పులీ గిలీ వుంజాలు తెంపుకు పారిపోతాయి. రేచుకుక్కలు పులుల్ని వేటాడి చీల్చి చెండాడుతాయి. ఐయామ్ నేచర్ లవ్వర్ - నేను వాటిని చంపటం అంగీకరించను. మన ఫారెస్టు వెల్త్ అరణ్య మృగ సంపదను రక్షించుకోవాలి." అని అరణ్యాల్ని గురించి, మృగాల్ని గురించి పెద్ద లెక్చరు కొట్టాడు. "పదిలెండి మావయ్యా భోం చెయ్యరూ" అన్నాను సన్నగా.

"మన మంతా కలిసి భోంచేద్దాం" అని పట్టుబట్టాడు మావయ్య. మేం ముగ్గురం కూర్చుని జస్ట్ పావు శేరు బియ్యపన్నం ముగ్గురం కొంచెం కొంచెం వడ్డించుకుని ఒడియాలు, పెరుగు, కొరివికారం వేసుకుని నంజు కుంటూ చెరో నాలుగు ముద్దలా తిన్నాం. మా మావయ్య ఏనుగుల గురించి, పులులు, హైనాలు,బ్రెసన్లూ పాముల గురించీ అనర్గళంగా మాట్లా డేస్తున్నాడు. మేం చేతులు కడుక్కుని వరండాలో కొచ్చేసరికి చంద్రుడు దేదీప్యమానంగా వెలిగిపోతున్నాడు. చీకట్లు విచ్చుకుని ఆకారాలు స్పష్టా స్పష్టంగా కనిపిస్తున్నాయా? మా తాటిచెట్టు మావయ్య బేగ్ తగిలించుకుని సర్దుకుని బయల్దేరాడు. "బడ్డీ -కాలాప్ ది జంగిల్ -అరణ్యం పిలుస్తోంది, వెళ్ళొస్తా" అని "బోయ్ ఇది చదువు"అని మేన్ "ఈటర్ ఆఫ్‌కుమావ్" నా చేతిలో పెట్టాడు.

మా తాటిచెట్టు మావయ్య ఆ తొలి వేకువవేళ పెద్దపెద్ద అడుగులు వేసుకుంటూ మెట్లుదిగి వెళ్లిపోయాడు. తరువాత మా వారు చెప్పారు - మావయ్య పాముల్ని పెంచాలనుకుంటున్నాడట. ఒక ఫారం పెడతాడ్ట. ఆ పాముల్నించి గరలం తీసి అమెరికాకు పంపిస్తాడ్ట. పాముల్ని మనవాళ్లు తెలివితక్కువగా చంపుతున్నారు. వాటిని పెంచి గరళం పిండి వాటితో బ్రహ్మాండమైన బిజినెస్ చేయ్యొచ్చునని చెప్పాడుట.

మన నేచర్‌లోనేలేదు. లవ్వింగు నేచర్ .... మనకి అడ్వెంచర్ లేదు. నేనా తెల్లవారుఝామున బోర్లా పడుకుని తాటిచెట్టు మావయ్య వెన కాల అడవుల్లో తిరుగుతూ పక్షుల్నీ, జంతువుల్నీ, మృగాల్నీ చూస్తూ వాటి నర్థం చేసుగుంటూ వాటితో ఆడుకుంటున్నట్లు కలగన్నాను.

మా మామయ్య ఎప్పుడన్నా జ్ఞాపకం వస్తాడు. అప్పుడు అడవులు చూద్దాం రమ్మని ఎవరో ఆహ్వానిస్తున్నట్లుగా ఫీలవుతాను. మావారికీ బట్టల స్టాండుమీద బెల్టును చూసినప్పుడల్లా హమ్‌డ్రాయడ్ గుర్తుకొచ్చి కాళ్లు చేతులూ వణుకుతాయట. ఆ గదిలోకి వెంటనే బల్బు కొనుక్కొచ్చారు మా తాటిచెట్టు మామయ్య లెక్చర్ల పుణ్యమా అని.